జూబ్లీహిల్స్‌లో డివైడర్ ఢీకొని కారు బోల్తా

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త : అతివేగం ప్రమాదకరమని ఎన్నిసార్లు హెచ్చరించిన వాహనదా రుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడంలేదు. చేతిలో వాహనం ఉంటే చాలు రైయ్ మంటూ దూసుకెళ్తున్నారు. జూబ్లీహిల్స్‌లో నిద్రమత్తులో కారు బోల్తా పడిన ఘటన మరవక ముందే మరొక కారు అతివేగంగా వచ్చి డివైడర్ ఢీకొని బోల్తా ప డింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45, గీతా ఆర్ట్స్ ఆఫీస్ సమీపంలో డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. అయితే కారులో ప్రయాణించే వ్యక్తి మద్యం సేవించి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసినట్లు అనుమానిస్తున్నారు.కారు నడి పిన వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు రాత్రులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు ఎన్నిసార్లు నిర్వహించినా ఎనిన చర్యలు తీసుకున్న మందుబాబుల్లో మాత్రం మార్పు రావడంలేదు. దీంతో ప్రమాదాలు ఎక్కువగా మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం లేదంటే అతివేగంగా వచ్చి ప్రమాద బారిన పడడం ఇవే తరచుగా జరుగుతున్నాయి.

వరంగల్ సభకు తరలివెళ్లిన కంటోన్మెంట్ బిజెపి నేతలు

కంటోన్మెంట్,జూలై 8 ప్రభాతవార్త: వరంగల్‌లో శనివారం తలపెట్టిన ప్రధానీ నరేంద్ర మోడి సభకు సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల నుంచి వందలాది మంది బిజెపి కార్యకర్తలు, నాయకులు తరలివెళ్ళారు. మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో రైల్ నిలయం నుంచి వరంగల్ బిజెపి సభకు బారీగా తరలివెళ్లారు.

ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దర్శనానికి క్యూలైన్‌లో భక్తులు (ఇన్‌సెట్‌లో అమ్మవారు)

నేడే ఉజ్జయినీ మహాకాళి ఆషాడ బోనాలు

తెల్లవారు జామున గం 3.30 అమ్మవారికి
తొలిబోనం సమర్పించనున్న మంత్రి తలసానికి కుటుంబం
రంగు రంగుల పూలు,
విద్యుద్దీపాలతో సుందరంగా రూపుదిద్దుకున్న ఆలయం
భక్తుల దర్శనానికి అన్ని రకాలైన ముందస్తు ఏర్పాట్లు

బేగంపేట, జులై 8,ప్రభాతవార్త : ఆషాడమాసం బోనాల జాతరకు సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.నేడు అమ్మ వారి బోనాల జాతర కావడంతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు.9న (ఆదివారం)బోనాలు, 10న(సోమవారం) పోతు రాజుల గావు,రంగం,అంబారీ ఊరేగింపు,సాగనంపు ప్రధాన పూజలు నిర్వహించనున్నారు. ఆదివారం తెల్లవారు ఝామున గం 3.30నిలకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన కుటుంబంతో అమ్మ వారి ఆలయానికి వచ్చి తొలిబోనం సమర్పించనున్నారు.

అమ్మ వారి ఆలయానికి పోటెత్తిన భక్తులు.. ఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతర సందర్భంగా శని వారం ఉదయంనుంచి రాత్రి వరకు అమ్మ వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.

దర్శనానికి 9క్యూలైన్లు.. ఈ ఏడాది ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని భక్తులు దర్శించుకు నేందుకు మొత్తం 9 క్యూలైన్లను ఏర్పాటు చేసారు. వచ్చిన భక్తులు వచ్చినట్లే అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు,

బోనాల లైన్లు.. సికింద్రాబాద్ బాటా నుంచి సుభాష్ రోడ్డు గుండా బోనాల లైన్, ఎంజీరోడ్డు పాతరాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ నుంచి మరో బోనాల లైన్. జేమ్స్‌స్ట్రీట్ నుంచి కూడా ఒక బోనాల లైన్

సాధారణ భక్తులులైన్లు.. రాంగోపాల్‌పేట పాత పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభం అవుతుంది. జనరల్ బజార్ జ్యోతి ఫోటో స్టూడియో నుంచి ప్రారంభం అవుతుంది.

ప్రత్యేక లైన్లు.. టుబాకో బజార్ నుంచి ఒక లైన్ (దాతలు,ధర్మకర్తలు,పాస్‌ల ద్వారా వచ్చేవారికోసం) జనరల్ బజార్ జ్యోతి ఫోటో స్టూడియో నుంచి ఒక లైన్ ప్రారంభం అవుతుంది.రాజకీయ నాయకరులు,ప్రముఖులు పాత రాంగోపాల్ పేట పోలీస్‌స్టేషన్ ముందు ఆర్చి నుంచి ఆలయానికి చేరుకుంటారు.గర్భగుడికి ఎదురుగా ఉండే మాతంగేశ్వరి ఆలయం వద్ద బోనం సాక సమర్పించేలా ఏర్పాటు చేసారు.రంగం కూడా ఇక్కడే నిర్వహిస్తారు.క్యూలైన్ల ద్వారా అమ్మ వారి దర్శనం కోసం ఆలయం లోకి చేరుకున్న భక్తులు అమ్మ వారు సులువుగా దర్శనం అయ్యేలా ఎత్తుగా గద్దె ఏర్పాటు చేసి క్యూలైన్ల ద్వారా దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనం అనంతరం ఆలయం నుంచి బయటకు వెళ్లేందుకు నాలుగు మార్గాలు ఏర్పాటు చేసారు.గుడి లోపల గుడి బయటగ ప్రధాన ముఖ ద్వారం సుభాష్ రోడ్డు,ఆర్సీరోడ్డు,ఎంజీ రోడ్డు ఎస్డీరోడ్డు ప్రాంతాల్లో పోలీసులు మూడంచెల భద్రతను ఏర్పాటు చేసారు.రెండువేల మంది పోలీసులు,200 సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేసారు.

పార్కింగ్ చేయాల్సిన ప్రాంతాలు

- హరిహరా కళాభవన్ (4వీలర్స్,50,2వీలర్లు200)
- మహబూబ్ కాలేజీ (4వీలర్లు100,టూవీలర్లు 300)
- ఓల్డ్‌జైల్‌ఖానా(2వీలర్లు 100)
- ఇస్లామియా బాయ్స్‌హైస్కూల్ (4వీలర్లు 20,2వీలర్లు 60)
- అడివయ్య ఎక్స్‌రోడ్డు (4వీలర్లు 20,2వీలర్లు 100),
- ఎంజీ స్టాచ్యూ(4వీలర్లు 20,2వీలర్లు 100)
- బెల్సన్ తాజ్ త్రిస్టార్ (4వీలర్లు 20,2వీలర్లు 100)
- అంజలి థియేటర్ 4వీలర్లు20,2వీలర్లు 100

ఉజ్జయినీ మహాకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

పద్మశాలీలు తయారు చేసిన పట్టు వస్త్రాలను అమ్మ వారికి అందిస్తున్న దృశ్యం

బేగంపేట జులై 8,ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతర సందర్భంగా పద్మశాలీలు అమ్మ వారికి శని వారం పట్టు వస్త్రాలను నమర్పించారు. మొట్ట మొదటి సారి గా పద్మశాలీలు తయారు చేసిన చేనేత పట్టు వస్త్రాలను అమ్మ వారికి అందించడం తమ అదృష్టమని సికింద్రాబాద్ గణేష్ దేవాలయం మాజీ ఛైర్మన్ జయరాజ్,అఖిలభారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షురాలు వనం దుష్మంతలు పేర్కొన్నారు.తెలంగాణా రాష్ట్రంలో ఆషాడ మాసంలో అత్యంత ప్రతిష్టాత్మక మైన ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి బోనాల జాతర ను అంగ రంగ వైభవంగా నిర్వహిస్తారని,ఈ మహో త్సవంలో పద్మశాలీలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని,అమ్మ వారికి నేతన్నలు నేసిన పట్టు చీరె,పట్టు వస్త్రాలను మొదటిగా అమ్మ వారికి సమర్పిస్తారన్నారు.ఇందులో భాగంగా అఖిల భారత పద్మశాలీ సంఘం తెలంగాణా ప్రాంత పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గణేష్ దేవాలయం ధర్మకర్త జయరాజ్ నేతృత్వంలో ర్యాలీగా వెళ్లి అమ్మ వారికి చేనేత పట్టు వస్త్రాలను సమర్పించారు.

రక్షణ కల్పించండి

గవర్నర్‌కు ఓ ఉపాధ్యాయుడు విజ్ఞప్తి

సైఫాబాద్, జులై 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఫోక్స్ చట్టం దుర్వినియోగం జరుగుతున్న నేపథ్యంలో సాక్ష్యాలు లేక నేరస్తులు తప్పించుకుంటున్నారని ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల క్లాస్‌రూంలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై హైదరాబాద్ విద్యాశాఖాధికారికి (డిఇఓ) రోహిణికి విజ్ఞప్తి చేయగా గత ఏడాది డిసెంబరు 20వ తేదీన తనని కార్యాలయంకు పిలిపించుకుని బేదిరింపులకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బెదిరింపులపై తక్షణమే ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేనలు స్పందించి డిఇఓపై సమగ్రమైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. డిఇఓ రోహిణి తనని వికలాంగుడని కూడా చూడకుండా సిసి కెమోరాలు ఎక్కడ నుంచి తీసుకురావాలని ?తనని ప్రశ్నించారని, అలాంటి ప్రోవిషన్ ఏమైనా ఉన్నాదా? పిచ్చిపిచ్చిగా ఆర్‌టిఐ ద్వారా పిటిషన్స్ వేస్తున్నావని, నిన్ను సస్పెండ్ చేస్తానని, పోలీసులకు ఫోన్ చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

తూనికల్లో మోసం!

సూపర్‌మార్కెట్లో గానీ, కిరాణ దుకాణాల్లో గానీ సరుకులు కొనుగోలు చేస్తున్నారా.. తూకం సరిపోతుందని భావిస్తున్నారా.. చెల్లించే డబ్బులకు సరిపడా వచ్చాయని అనుకుంటున్నారా.. అయితే మీరు పప్పులో కాలేసినట్లే.. ఎందుకైనా మంచిది మీరు కొన్న సరుకులను వేరే కాంటాలో వేసి తూకం సరిపోయిందా లేదా చూసుకోండి. నగరంలో చాలా దుకాణాలు సూపర్‌మార్కెట్లలో చాలా చోట్ల తూకాల్లో వ్యత్యాసం వస్తుంది. వినియోగదారుడు చెల్లించే డబ్బుకు న్యాయం జరగడం లేదు. తూనికలు కొలతల్లో మోసం చేస్తూ వ్యాపారులు నిలువునా దోపిడీ చేస్తున్నారు. ధర విషయంలో రాజీ పడని వ్యాపారులు తూకంలో మాత్రం దగా చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేడు. తమకు జరుగుతున్న మోసాలను వినియోగదారుడు గుర్తించినా ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి.

నిబంధనలు అతిక్రమిస్తున్న వ్యాపారులు
కార్యాలయాలకే పరిమితమవుతున్న అధికారగణం
మొక్కుబడిగా తనిఖీలు.. స్వల్ప పెనాల్టీలతోనే సరి
నష్టపోతున్న ప్రజలు.. మోసాలు అరికట్టేదెలా

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త: కొందరు వ్యాపారులు వినియోగ దారులును నిండా ముంచుతున్నారు. తూకాల్లో మోసం చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. తక్కువ తూకం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కొందరు వ్యాపారులు తూకాల్లో మోసం యథేచ్ఛగా చేస్తుంటే.. మరికొందరు దొడ్డిదారిన చేస్తున్నారు. ఇలా కిలోకు ఏకంగా 100 గ్రాముల నుంచి 200 గ్రాముల వరకు తక్కువ తూకం వేస్తున్నారని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. వ్యాపారుల మోసాలు పెరుగుతున్నా తూనికలు కొలతలు శాఖ తనిఖీలు మొక్కుబడిగా ఉంటున్నాయని విమర్శలు వస్తున్నా యి. కేసుల నమోదు జరిమానాలు అంతంత మాత్రమేనంటున్నారు.

కటింగ్ బాట్లు..సెట్టింగ్ మిషన్లు..

మార్కెట్‌లో కిలో పండ్లు,కూరగాయలు మటన్,చికన్,చేపలు వంటివి ఏమీ కొన్నా 800-900 గ్రాములే ఉంటున్నాయి. వివిధ బ్రాండ్ల నూనె ప్యాకేట్లలో నిర్దేశించిన బరువు కంటే తక్కువగా నూనె ఉంటోంది. లీటర్ ప్యాకెట్లలో 50నుండి 100గ్రాములు..5లీటర్ల బాటిళ్లలో 200 నుండి 400 గ్రాముల వరకు తక్కువగా ఉంటుంది. కొన్ని పెట్రోల్ బంకుల్లో కొనుగోలు చేస్తున్న ప్రతి లీటర్ పెట్రోల్, డీజిల్ 50మిల్లీ లీటర్ల నుండి 100 మిల్లీలీటర్లు తక్కువగా ఉంటుంది. రేషన్ దుకాణాల డీలర్ల చేతివాటమైతే మరీ ఎక్కువగా ఉంటోంది. వ్యాపారులు బాట్ల (తూనిక రాళ్ల) కింది భాగంలో కట్ చేస్తారు. కనీసం 100 గ్రాముల నుంచి 200 గ్రాముల వరకు అందులో ఉన్న ఇనుము తీసేస్తారు. ముందు భాగంలో భాగానే కనిపించినా.. అడుగు భాగం మాత్రం డొల్లగా ఉంటుంది. చేతి లో పట్టుకుని సరిగ్గా చూస్తే కాని తెలియని పరిస్థితి. కటింగ్ చేసిన భాగంలో ఒక రేసును పెడతారు. ఇలా ఏమాన రతం అనుమానం రాకుండా వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుంటారు. మరోవైపు వెయింగ్ మిషన్ల ద్వారా కూడా తూకంలో మోసం జరుగుతోందని వినియోగ దారులు వాపోతున్నారు. ఎలాంటి అనుమానం రాకుండా మిషన్ కింద వైపు ఉన్న బటన్ నొక్కితే సరిపోతుందని, కిలోకు 200 గ్రాముల నుంచి 100 గ్రాముల వరకు తక్కువ తూగేలా సెట్టింగ్ చేయవచ్చని తెలుస్తోంది.

పట్టించుకోని అధికారులు.. సాధారణ త్రాసులతో మోసం చేస్తారని, ఎలా క్ట్రానిక్ కాంటాలతో మోసం ఉండదని జనంలో అభిప్రాయం ఉంది. కానీ వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాంటాలను ట్యాంపరింగ్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. అసలు సాధారణ త్రాసుల కన్నా వీటితో మరిత సులువుగా మోసం చేసే అవకాశం ఉండటమే దీనికి కారణం. ఎలక్ట్రానిక్ కాంటాలు ఖాళీగా ఉన్నప్పుడు డిస్‌పే సున్నా(0) బరువును చూపిస్తుంది. తర్వాత సరుకులు పెట్టి బరువు లెక్కిస్తారు. అయితే ఎలక్ట్రానిక్ కాంటాలపై ఉండే ఆప్షన్‌ను మార్చడం ద్వారా తక్కువ సరుకులు పెట్టినా ఎక్కువ బరువు డిస్‌ప్లేలో కనిపించేలా చేస్తున్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారుల నిర్లక్ష్యం వ్యాపారులకు కల్పతరువుగా మారిందని విమర్శలు వస్తున్నాయి. వినియోగదారులు ఫిర్యాదు చేస్తేకాని అధికారులు తనికీ చేసే పరిస్థితి లేదని, స్పెషల్ డ్రైవ్‌లు సైతం అంతంత మాత్రంగానే ఉంటున్నా యని చెబుతున్నారు. నిబంధనల ప్రకారం.. కాంటాలు, తూకం రాళ్లను రెండేళ్లకోసారి, ఎలక్ట్రానిక్ కంటాలను ఏడాదికోసారి తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీ చేసి స్టాంపింగ్ చేయాల.ఇ తక్కువ తూకం వేసేవారికి జరిమానా విధించాలి. అయితే ఇదంతా మొక్కుబడిగా తయారైందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మోసాలపై అధికారుల వివరణ కోసం ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు.

జిహెచ్ఎంసిది అంతా ఆర్భాటమే

నగరంలో కనిపించని చాలా టాయిలెట్లు
ఉన్నవి సైతం నిర్వహణ కరువై కంపుకొడుతున్నాయి

టాయిలెట్ల నిర్వహణ కోసం జిహెచ్ఎంసి రూ.22-25కోట్ల రూపాయల వరకు ఖర్చు చేస్తుంది. అయినా ఏ మాత్రం ఫలితం కనిపించడం లేదు. దాదాపుగా ఒక్కోక్క టాయిలెట్‌కు రూ.3500 రూపాయలు నెలకు ఖర్చు చేస్తుంది. ఇన్ని కోట్లు ఖర్చుచేస్తున్న పలితం మాత్రం కనిపించడం లేదు. కోట్ల రూపాయల వెచ్చించి నిర్మించి, కోట్ల రూపాయలను నిర్వహణకు ఖర్చుచేస్తున్న ఫలితం శూన్యం.

హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త : హైదరాబాద్ నగర పాలక సంస్థ ప్రజల అవసరాల కోసం టాయిలెట్లను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. టాయిలెట్‌లు లేకపోవడంతో పుట్‌పాత్‌లు, ఇతర రహదారులు అధ్వాన్నంగా మారుతున్నాయని పేర్కొంటూ టాయిలెట్ల నిర్మాణం చేస్తున్నామని జిహెచ్ఎంసి ఆర్భాటంగా ప్రకటించింది. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో భాగంగా ఈ టాయిలెట్ల నిర్మాణాలను చేపట్టారు. దాదాపు నగర వ్యాప్తంగా 3500 ప్రాంతాలలో 7800 టాయిలెట్లను నిర్మాణం చేపట్టారు. నగర వ్యాప్తంగా 10వేల టాయిలెట్లను నిర్మాణం చేయాలని భావించినప్పటికీ 7800 టాయిలెట్లను మాత్రమే నిర్మాణం చేపట్టారు. వీటిని బిల్ట్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ పేరుతో నిర్మాణం చేపట్టారు. కానీ వీటిలో చాలా టాయిలెట్లు కనిపించకుండా పోయాయి. వీటి నిర్వహణ అధ్వాన్నంగా తయారైంది. 7800 టాయిలెట్లలో ప్రస్తుతం ఎన్ని పనిచేస్తున్నాయంటే అధికారులకే తెలియని పరిస్థితి నెలకొంది. కనీసం టాయిలెట్లపై నిర్వహణ లేకపోవడంతో టాయిలెట్లు ఉన్న పరిసర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రజలు భయపడాల్సిన దుస్థితి నెలకొంది. టాయిలెట్‌లలో చాలా కుండీలు కనిపించకుండా పోయాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. టాయిలెట్ల నిర్వహణ చేస్తున్న ఏజెన్సీ తూతూమంత్రంగా నిర్వహణ పనులు చేపడుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కారణంగా ఇలాంటి పరిస్థితులు వచ్చాయన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షణలో భాగంగా నిర్మించిన ఈ టాయిలెట్ల నిర్వహణ విషయంలో మొదటి నుంచే ఆరోపణలు వెల్తువెత్తుతున్నాయి. నాణ్యతమైన సామాగ్రిని ఉపయోగించలేదని అంటున్నారు. దీంతో నిర్మాణం చేసిన కొద్ది రోజుల్లోగా పగిలిపోవడం, ఇరిగిపోవడం జరిగాయని అంటున్నారు. అంతేకాకుండా గాలివానలకు కొన్ని టాయిలెట్లపై ఏర్పాటు చేసిన సామాగ్రి ఎగిపోవడం సైతం జరిగిందన్నారు.

టాయిలెట్ల నిర్వహణ కోసం జిహెచ్ఎంసి రూ.22-25కోట్ల రూపాయల వరకు ఖర్చు చేస్తుంది. అయినా ఏ మాత్రం ఫలితం కనిపించడం లేదు. దాదాపుగా ఒక్కోక్క టాయిలెట్‌కు రూ.3500 రూపాయలు నెలకు ఖర్చు చేస్తుంది. ఇన్ని కోట్లు ఖర్చుచేస్తున్న పలితం మాత్రం కనిపించడం లేదు. కోట్ల రూపాయల వెచ్చించి నిర్మించి, కోట్ల రూపాయలను నిర్వహణకు ఖర్చుచేస్తున్న ఫలితం శూన్యం. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన టాయిలెట్ల పరిస్థితి అధ్వాన్నంగా మారడంతో మళ్లీ పాత పరిస్థితులు వస్తున్నాయి. మళ్లీ పుట్‌పాత్‌లే టాయిలెట్‌గా మారాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా నిర్వహణ విషయంలో ఫెయిల్ అయిన ఏజెన్సీ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడంతో పాటు ఏజెన్సీ ఇష్టారాజ్యంగా మారింది. నగరంలో కోట్లాది రూపాయలను ఖర్చుచేసిన ఈ టాయిలెట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా ఎక్కడెక్కడ టాయిలెట్‌లు కనిపించడకుండా పోయాయో వాటి విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బండ్లగూడలో జోరుగా సాగుతున్న హాత్‌సేహాత్ జోడో యాత్ర

నార్సింగి, జూలై 8 ప్రభాతవార్త : పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పీసీసీ ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గత పక్షం రోజులుగా చేస్తున్న "హాత్‌సేహాత్ జోడో" యాత్ర బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో జోరుగా కొనసాగుతుంది. రోజు రోజుకు ప్రజల నుంచి అనూహ్యంగా మద్దతు పెరుగుతుంది. కాంగ్రెస్ నాయకులు సైతం ప్రతీ కాలనీ, ప్రతీ గడపకు వెళ్లి గత పదేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఈ 9.ఏళ్లలో బిజేపీ, బిఆర్ఎస్‌లు చేసిన ప్రజా వ్యతిరేక పనులను వివరిస్తూ వెళ్తున్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ప్రతీ గ్రామంలో పేదలందరికి 10.ఎకరాల స్థలంలో 60.గజాల పట్టాలు ఇచ్చామని, తెల్ల రేషన్ కార్డులు, పింఛన్లు అందజేశామన్నారు. 9.ఏళ్ల కాలంలో ఒక్క రేషన్ కూడా కొత్తవి ఇవ్వకపోగా ట్యాక్సీ కార్లను నడుపుకొని పొట్ట పోసుకుంటున్న వారికి సైతం తెల్ల కార్డులు రద్దు చేశారని విమర్శించారు. చాలా మంది వృద్దుల పెన్షన్లను రద్దు చేశార న్నారు. ఎప్పుడైనా పేదలకు అండగా నిలబడేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలిపారు. కర్నాటకలో వలే తెలంగాణలో కూడా ప్రజాకర్షక పతకాలు అమలు చేసి పేదలు లబ్ది పొందేలా చూస్తామని, ఈ దఫా ప్రజలందరూ పార్టీలకు అతీతంగా కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2.లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు రూ.4.వేల భృతి ఇస్తామన్నారు. తెలంగాణ అమర వీరుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.25.వేల పెన్షన్, రూ.10లక్షల వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్, జ్ఞాన్‌అభిలాష్, రమేష్, గోపాల్, రవి, కృష్ణారెడ్డి, బచ్చన్న, జగన్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో హాత్‌సేహాత్ జోడో యాత్ర చేస్తున్న పిసిసి ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్

బోనాల జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

బేగంపేట జులై 8,ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతర సందర్భంగా జులై 8వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి జులై 10న జాతర ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు,పార్కింగ్ ఏర్పాట్లను నగర పోలీసులు ప్రకటించారు.కర్బలా మైదానం,రాణిగంజ్,రాంగోపాల్‌పేట పాత పోలీస్‌స్టేషన్, ప్యారడైజ్, సీటీఓ,ప్లాజా, ఎస్‌బిఐ ఎక్స్‌రోడ్, వైఎమ్‌సీఏ,ఎక్స్‌రోడ్స్,సెయింట్ జాన్స్‌రోటరీ,సంగీత్ ఎక్స్‌రోడ్, ప్యాట్నీ ఎక్స్‌రోడ్,జంక్షన్లలో రాకపోకలు నిషేదం అని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణీకులు స్టేషన్ కు చేరుకోవడానికి ముందుగా బయలు దేరాలని,పోలీసులు సూచించారు.

మూసేసే రోడ్లు.. టుబాకోబజార్ ,హిల్ స్ట్రీట్ నుండి మహంకాళీ ఆలయానికి వెళ్లే దారి,బాటా క్రాస్ రోడ్డు నుంచి పాత రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్, సికింద్రాబాద్ వరకు ఆదెయ్య ఎక్స్‌రోడ్డు నుంచి మహంకాళీ ఆలయానికి వెళ్లేదారి, జనరల్ బజార్ సికింద్రాబాద్ నుంచి మహంకాళీ ఆలయానికి వెళ్లేదారి.

గడువు దాటితే స్వాధీనమే..

- జీవో59 లబ్దిదారులు క్రమబద్ధీకరించుకోవాలి
- లేదంటే చర్యలు తప్పవు : తహసీల్దార్ పద్మప్రియ

జీవో59 డబ్బులు చెల్లించని నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

దుండిగల్, జులై 8 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో59లో అర్హులైన లబ్దిదారులు గడువులోగా డబ్బులు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వ ఆదేశానుసారం చర్యలు చేపడుతామని గండిమైసమ్మ-దుండిగల్ మండలం తహసీల్దార్ పద్మప్రియ పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణలు చేసుకొని కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి క్రమబద్ధీకరించుకొవడాని ప్రభుత్వం జీవో59 కింద రెండుసార్లు అవకాశం కల్పించింది. ధరఖాస్తులను పరిశీలించిన అధికారుల బృందం అర్హులైన వారందరికి నిర్మాణ విస్తీర్ణం ప్రకారం డబ్బులు చెల్లించాలని నోటీసులు జారీ చేశా ము. డబ్బులను మూడు దఫాలుగా చెల్లించే విధంగా వెసలుబాటును ప్రభుత్వం కల్పించింది. డబ్బులు చెల్లించిన వారికి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. మరికొందరూ లబ్దిదారులు కాలయాపన చేస్తున్నా రు. ప్రభుత్వం అందించిన మంచి అవకాశాన్ని వినియోగించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గడువులోగా డబ్బులు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని లేని యెడల ప్రభుత్వ ఆదేశానుసారం చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. అదే విధంగా ఎవైనా సవరణలు ఉంటే లబ్దిదారులు అర్జి పెట్టుకుంటే పరిశీలిస్తామన్నారు.

డబ్బులు చెల్లించని నిర్మాణాలపై చర్యలు.. జీవో 59 నోటీసులు అందుకొని డబ్బులు చెల్లించని పలు నిర్మాణాలపై రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. దూలపల్లి సర్వేనంబర్ 182లోని పలు నిర్మాణాలను ఆర్ఐ భారతి ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో కూల్చివేశారు. దీంతో లబ్దిదారుల్లో ఆందోళన మొదలైంది.

సికింద్రాబాద్ పరిధిలో రెండురోజులు వైన్‌షాపులు బంద్

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త : నగరంలోని పలు ప్రాంతాల్లో రెండు రోజుల పాటు వైన్‌షాపులు బంద్ కానున్నాయి. ఆదివారం ఉదయం 6 నుంచి 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు వైన్స్, బార్లు మూతపడనున్నాయి. సికింద్రాబాద్ పరిధిలోని గాంధీనగర్, చిలకల గూడ, లాలాగూడ, వారాసిగూడ, బేగంపేట, బోయిన్‌పల్లి, గోపాలపురం, తుకారాంగేట్, మారేడ్‌పల్లి, మహంకాళి, రాంగోపాల్‌పేట, మార్కెట్ పిఎస్, తిరుమలగిరి, కార్ఖానా, బొల్లారం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని వైన్‌షాపులు, బార్లు అన్ని బంద్ కానున్నాయి. లష్కర్ బోనాల సందర్భంగా వైన్‌షాపులు, బార్లు మూసివేయాలని అధికారులు నిర్ణయించారు.

నగరంలో భారీ వర్షం

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త : నగరంలో శనివారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది.ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్, కూకట్‌పల్లి, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, హైటెక్‌సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, మణికొండ, సికింద్రాబాద్, ఈసిఐఎల్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, బోఉప్పల్, నారాయణగూడ ప్రాంతాల్లో వర్షం పడింది. వర్షానికి రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. రోడ్లపై నీళ్లు నిలవడంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పంజ

ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

జంపన ప్రతాప్

1వ వార్డు కంసారి బజార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న జంపనప్రతాప్

అడ్డగుట్ట, జూలై 8 ప్రభాతవార్త: ప్రజా ధనం వృధా కాకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. శనివారం 1వ వార్డులోని బోయిన్‌పల్లి కంసారి బజార్, జయనగర్, వాయు నగర్, చిన్నతోకట్ట ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో తరుచుగా డ్రైనేజీ పైప్‌లైన్లు మార్చడంతో లక్షలాధి రూపాయల ప్రజా ధనం వృధా అవుతుందన్నారు. ప్రజా ధనం వృధా కాకుండా సిఈఓ దృష్టికి తెచ్చి మ్యాన్‌హోల్స్, డ్రైనేజీ పైపేల మరమ్మతుల్లో నాణ్యత ప్రమాణాలతో జరిగే విధంగా చేపట్టాలని సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు.

విజయసంకల్ప సభకు భారీగా తరలివెళ్లిన బిజెపి నాయకులు

గుడిమల్కాపూర్ నుండి తరలివెళ్లిన బీజేపీ నాయకులు

మెహిదీపట్నం, జులై 8, ప్రభాతవార్త : వరంగల్‌లో నిర్వహించిన విజయసంకల్ప సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతుండడంతో శనివారం కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు దేవర వంశీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెల్లారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రానికి అత్యదికంగా నిధులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కేంద్రప్రభుత్వం నిధులతోనే నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తరలివెల్లిన వారిలో సీనియర్ నాయకులు గంగాధర్, నామ యాదగిరినేత, సందేశ్ యాదవ్, సుధాకర్ యాదవ్, ప్రభుపూజారి, రక్షిత్ సాగర్, నాగరాజు, శివరాజ్ యాదవ్, కార్యకర్తలు ఉన్నారు.

ప్రధానీ మోదీ సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

ప్రధానమంత్రి మోదీ సభకు తరలివెళ్లిన బిజెపి నేతలు

చిక్కడపల్లి.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభకు గాంధీనగర్ డివిజన్ నుంచి బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బిజెపివైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, నేతలు జి.దామోదర్, శ్రీకాంత్, ఆకుల సురేందర్, ఎం.ఉమేశ్, నవీన్‌కుమార్, బాలకృష్ణ, రాజేందర్, శ్రీనివాస్, నర్సింహా, లక్ష్మణ్‌యాదవ్, సత్యేందర్, చిర్ర యాదగిరి, హనుమంతు, సుక్క యాదగిరి, సంతోష్‌కుమార్‌తో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి, వేలకోట్లతో తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం, కుటుంబ పాలనతో అభివృద్ధిని గాలికొదిలేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన సమాధానమే అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడమేనని అన్నారు. రాష్ట్రంలో రూ.6100కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం తెలంగాణ ప్రజల గర్వకారణమని అన్నారు.

వరంగల్ సభకు తరలివెక్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి నేతలు

మాదాపూర్‌లో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి

మంత్రి తలసాని

5వ వార్డు మహాత్మ గాంధీ నగర్‌లో నల్లపోచమ్మ దేవాలయం గోపురంను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో మన్నెక్రిషాంక్, గజ్జెల నాగేశ్, శ్రీగణేష్, గొల్లకిట్టు, గంట రాజు

కంటోన్మెంట్, జూలై 8 ప్రభాతవార్త: అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డు మహాత్మగాంధీ నగర్లలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మవారి గోపురం, కమాన్‌లను మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బిఆర్ఎస్ నేతలు ఎన్.శ్రీగణేష్, సి.క్రిష్ణ యాదవ్, గొల్లకిట్టులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తేలకుంట సతీష్ గుప్త, ఆలయ అభివృది కమిటీ ప్రతినిధులు గంట రాజు, మల్లప్ప, నాగరాజు, బీమప్ప, వెంకటప్ప, కన్నప్ప, గంట సాయిరామ్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా గురుసత్కార పూజోత్సవం

నాంపల్లి, జూలై 8 ప్రభాతవార్త : సమాజంలో ప్రతీఒక్కరూ ముందుగా జీవితాన్ని ఇచ్చిన కన్న తల్లిదండ్రులను, తర్వాత జీవించడానికి విద్యా బోధన చేసిన గురువులను ఎల్లప్పుడూ పూజించాలని, జీవితాంతం వీరిని మరువకూడదని విజ్ఞప్తి చేసిన తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ పూర్వాధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తల్లిదండ్రులు మనకి జన్మనిస్తే, దేవుడి ఆశీస్సులందిస్తే, గురువుమాత్రం పురోగతినిందిస్తారని, గురువులేనిదే సమాజంలో ఏ అభివృద్ధేలేదని స్పష్టం చేశారు. కలకాలం గురువులను గుర్తుంచుకొని పూజాభావంతో గౌరవించాలని సూచించారు. ప్రముఖ సాంస్కృతిక సామాజిక సేవాసంస్థ హై ఆక్టేన్ ఆధ్వర్యంలో, సంస్థ అధ్యక్షుడు పి.అనిల్‌కుమార్ నిర్వహణలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన గురుపూజోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల శ్రీనివాసగుప్త విశిష్ట అతిథులు టీవి నటుడు లోహిత్‌కుమార్, వి.అంజి వల్లుమాన్, కె.రమేష్, పి.అనిల్‌కుమార్ తదితరులతో కలిసి ప్రముఖ కూచిపూడి నృత్యగురువులు డి.బాలాజీ కుమార్, బి.నరేష్‌కుమార్, టి.అనురాధ ఉదయ్, వై.మీనాక్షి తదితరులకు ఘనంగా సత్కారం చేశారు.

కులంపేరుతో దూషించిన బిల్డర్‌పై చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న రేణుకుంట్ల ఎల్లయ్య

సైఫాబాద్, జులై 8 ప్రభాతవార్త: అగ్రకుల అహంకారంతో ఎరుకల కులంపేరుతో దూషించిన బిల్డర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు,రేణుకుంట్ల ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడైన కుతాడి కృష్ణ ఎరుకలతో కలిసి ఆయన మాట్లాడుతూ రిలయన్స్ బిల్డర్స్ అనే పేరుతో సోమూరి రాజేశ్‌కిరణ్ వద్ద కొండాపూర్‌లో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్‌రూంకు 31 లక్షల రూపాయలు కృష్ణ చెల్లించడం జరిగిందన్నారు. కాగా ఆ ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం అసలైన ఓనర్లు వి.కల్పనారెడ్డి, డా.జి.కిరణ్‌రెడ్డిలకు మొత్తం డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. రాజేశ్‌కిరణ్‌ను తన 31 లక్షలు తిరిగి చెల్లించాలని బాధితుడు కృష్ణ కోరగా అతను డబ్బులు ఇస్తానని చెప్పి రోజులు గడిపారని, ఇటీవల రాజేశ్‌కిరణ్‌ను కృష్ణ గట్టిగా నిలదీయడంతో కులంపేరుతో దూషించడమే కాకుండా తమకు పోలీసు అధికారులు, రాజకీయ నాయకులు తెలుసునని బేదిరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు యాకస్వామి, కుతాడికు మార్, చెరుకు రమేష్, కుతాడి మల్లేష్, ఆనంద్ ప్రకాష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడలో ఎమ్మెల్యే పాదయాత్ర

పాదయాత్రలో అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం కాచిగూడలోని స్ట్రీట్ నెంబరు 3, రెడ్డి హాస్టల్ లైన్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలు సుకున్నారు. స్థానిక ప్రజలు వీధి చివర చెత్తా చెదారం పెరుకు పోయిందని, కుక్కల బెడద ఎక్కువైందని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వెంటనే సమస్యలు పరిష్కారించాలని అక్కడే ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.

బోనాల ఉత్సవాలను జరుపుకోవాలని

జిటియస్ దేవాలయంలో బోనాల పండుగ చెక్కులను అందజేస్తున్న జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, జూలై 8, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా బోనాల ఉత్సవాలను జరుపుకోవాలని హైదరాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. శనివారం వెంగళరావు నగర్‌లోని జిటియస్ దేవాలయంలో నియోజక వర్గంలోని ఆలయాల బోనాల ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం నుంచి చెక్కులను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అన్ని మతాలను గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయా పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పండుగ పర్వదినాలను శాంతి యుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీరామంజనేయ స్వామి దేవాలయం కార్యనిర్వాహణ అధికారి జియస్ నాయుడు, కార్పోరేటర్‌లు, దేదిప్య విజయ్‌కుమార్, రాజ్‌కుమార్ పటేల్, సిఎన్‌రెడ్డి, జిటియస్ దేవాలయం చైర్మన్ చిన్న రమేష్, వేణుగోపాల్ యాదవ్, డి.సంజీవ, కృష్ణమోహన్, సంతోష్, సిరాజ్, విజయ్‌సింహా, రమేష్‌నాయక్, ఎడిమధు, తదితరులు పాల్గొన్నారు.

రచయిత జావేద్‌కు డా. సినారె జాతీయ సాహిత్య పురస్కారం

నాంపల్లి, జూలై 8 ప్రభాతవార్త : ప్రముఖ హిందీకవి, సీని రచయిత, గీతకర్త జావేద్ అక్తర్‌కు 2023 సంవత్సరానికిగాను విశ్వంభర డా. సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారానికి శ్రీమతి సుశీలా నారాయణ ట్రస్ట్ ఎంపిక చేసినట్లు ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సి.గంగ, ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్యలు మీడియాకు తెలిపారు. జంజీర్, దీవార్, షోలే, హాథీమేరే సాథీ, సీతా ఔర్ గీత, డాన్, త్రిశూల్ వంటి విజయవంతమైన హిందీ సినిమాలకు సలీంతో కలిసి రచన చేయడంతోపాటు సాగర్, మిస్టర్ ఇండియా, బేతాబ్, అర్జున్, లక్ష్మ వంటి విశేష ప్రజాదరణ పొందిన చిత్రాలకు స్వీయరచన చేసిన జావేద్ 5 సార్లు జాతీ ఉత్తమ గీతరచయిత పురస్కారాన్ని, ఆరుసార్లు ఫిలిమ్‌ఫేర్ ఉత్తమ గీతరచయితగా, నాలుగుసార్లు ఉత్తమ స్క్రిప్ట్‌రైటర్‌గా ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకోవడంతోపాటు రాష్ట్రపతిచే నియమింపబడిన రాజ్యసభ సభ్యుడుగా సేవలందించారు. ఈ నెల 29న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రత్యేకంగా జరిగే జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి ఉత్సవంలో ప్రముఖ అతిథుల చేతులమీదుగా జావేద్‌ను ఘనంగా సత్కరించి పురస్కారంతోపాటు 5లక్షల రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేయనున్నట్లు గంగ, చెన్నయ్యలు వివరించారు.

జనహృదయ నేత వైఎస్ఆర్

టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్ ముదిరాజ్

చిక్కడపల్లి, జూలై 8ప్రభాతవార్త: జనహృదయ నేత,మాజీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి అని తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగేశ్ ముదిరాజ్ అన్నారు. శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పర్వతాలు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ పేదల గుండెచప్పుడు వైఎస్ఆర్ అని,లక్షలాది పేద ప్రజల అభిమానాన్ని చూరగొన్న నేత అని, విలక్షణమైన రాజకీయ నాయకుడు, పట్టుదలకు పెట్టింది పేరు వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రాజు, వర్మ, రాములు, శివ, ఉదయ్, నాగసాయి, వల్లభ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి: సంజయ్ అగర్వాల్

మెహిదీపట్నం, జులై 8, ప్రభాతవార్త : రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే తమ లక్ష్యమని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంజయ్ అగర్వాల్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరికి అందించడంలో గత పాలకులు పూర్తిగా విఫలం చెందారన్నారు. భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారత కేంద్ర కార్యాలయాన్ని శనివారం లక్డీకపూల్‌లోని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆపార్టీ వ్యవస్థాక అధ్యక్షులు సంజయ్ అగర్వాల్, జాతీయ అధికార ప్రతినిధి ఆర్.కె.ఎం.రాజులు హాజరై ప్రారంభించారు.

వరంగల్‌లో జరిగే ప్రధాని మోదీ సభకు భయలుదేరిన మహాలక్ష్మీరామన్‌గౌడ్

'చలో వరంగల్' సభకు బిజెపి కార్యకర్తలు

హైదరాబాద్, జులై 8 ప్రభాతవార్త: వరంగల్‌లో ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి తమవంతులో భాగంగా హిమాయత్‌నగర్ డివిజన్ నుంచి ఆనేక మంది బిజెపి కార్యకర్తలు 'చలో వరంగల్' కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం ఉదయం హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు హిమాయత్ నగర్ నుంచి వరంగల్‌కు భయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడుతూ వరంగల్‌లో ప్రధాని పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, ఈ సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభలో బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి

సైఫాబాద్, జులై 8 ప్రభాతవార్త: ప్రముఖ సోషలిస్టు నాయకుడు మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి కార్యక్రమం శనివారం జాతీయ భారత్ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషలిస్టు నేత జయప్రకాష్‌నారాయణ్ నేతృత్వంలో చంద్రశేఖర్ ఆనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని పేద, మధ్యతరగతి ప్రజలకు ఏనలేని సేవలు అందించారన్నారు.

గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్‌లో ముసలం

ఎవరికి వారే యమునా తీరే.. ఎవరి గ్రూపులు వారివే

గోషామహల్, జూలై 8 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్‌లో గ్రూపు తగాదాలతో విజయం సాధించాల్సిన ఎమ్మెల్యే సీటును కోల్పోయే ప్రమాదంలో ఉంది.గ్రూపు తగాదాల మూలంగా 2021 సంవత్సరంలో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఎన్నికల్లో ఉన్న మూడు కార్పొరేటర్ల సీట్ల కోల్పోయారు.అంతటికి ముఖ్య కారణం.ఇటు ఉద్యకారులమంటూ, తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటి సారి ఇతర పార్టీల నుంచి కార్పొరేటర్లు టిక్కెట్లు దక్కించుకుని విజయం సాధించారు. రెండవ సారి కూడా వారికే కార్పొరేటర్ల టిక్కెట్లు కేటాయించడంతో ఉన్న టిఆర్ఎస్ మూడు కార్పొరేటర్లను ఓడించారు. వీరు గెలిస్తే 2023 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిక్కెట్ తీసుకుని వస్తే మళ్లి ప్రచారం చేసి గెలిపించాల్సి వస్తుందని ఏకంగా కార్పొరేటర్లను ఓడించేందుకు అంతర్గత ప్రచారం చేసి ఓడించామని చెప్పుకుంటున్నారు. 2018 స వత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా గ్రూపు తగాదాలతో బిజెపి చేతిలో ఓటమి పాలయ్యారు.ఒక వైపు స్థానిక ఎమ్మెల్యేపై కొంత వ్యతిరేకత ఉన్నప్పటికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోలేదు. 2018 సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రేమ్‌సింగ్‌రాథోడ్ ఇతర పార్టీలనుంచి, టిఆర్ఎస్‌లో చేరిన నాయకులను, కార్యకర్తలను, చివరకు ఉద్యమకారులను సరిగా పట్టించుకోలేదని, అందుకే పార్టీ అభ్యర్థి గెలుపుకోసం సక్రమంగా పని చేయలేదని జోరుగా అప్పట్లో ప్రచారం జరిగింది.గతంలో బిజెపి నుంచి గెలిచిన ప్రేమ్‌సింగ్‌రాథోడ్ టిఆర్ఎస్,పార్టీల నాయకుల కన్ను,బిజెపిలో ఉన్న నాయకులను అధికంగా నమ్మినట్లు అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. ప్రస్తుతం గోషామహల్ నియోజకవర్గంగా మూడు నెలల క్రితం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా కొనసాగిన ప్రేమ్‌సింగ్ రాథోడ్‌ను తప్పించి, గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా నందకిషోర్ బిలాల్‌కు భాద్యతలు అప్పగించారు. భాద్యతలు చేపట్టిన నంద కిషోర్‌వ్యాస్‌పై ఏకంగా పి.సంతోష్‌గుప్త ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, మాజీ కార్పొరేటర్లు పరమేశ్వరి సింగ్,పి.మమత సంతోష్‌గుప్త, ముఖేష్‌సింగ్,రామచంద్రరాజు,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్,పి.సంతోష్‌గుప్త, ఉద్యమకారులు శంకర్‌లాల్‌యాదవ్,బెజ్జిని శ్రీనివాస్,రమేష్‌గుప్త తదితరులు ఏకంగా నగరంలోని ఓ హోటల్‌లో నంద్‌కిషోర్‌వ్యాస్‌కు వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారు. ఆల్పాహార విందు చేశారు. ఇన్‌చార్జ్‌గా ఉన్నప్పటికి ఈ సారి గోషామహల్ నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ నుంచి టిక్కెట్ ఆశిస్తున్న మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్, బిఆర్ఎస్ నాయకులు పి.సంతోష్‌గుప్త, ఆర్వీమహేందర్ కుమార్, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్, మహిళా నాయకురాల నుంచి మాజీ కార్పొరేటర్లు పి.మమత సంతోష్‌గుప్త, పరమేశ్వరిసింగ్, శాంతిదేవి అసెంబ్లీ అభ్యర్థి టిక్కెట్ ఆశిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏమి జరుగుతుందో వెచ్చి చూడాల్సిందే.

మణికొండ మున్సిపాలిటీలోని 14.వ.వార్డులో మొక్కలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ యాలాల లావణ్య.

ఇళ్ల ముందు మొక్కలు నాటి కాపాడుకోవాలి

నార్సింగి, జూలై 8 ప్రభాతవార్త : ప్రజలంతా తమ ఇళ్ల ముందు మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలని మణికొండ మున్సిపల్ 14.వ,వార్డు కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్ పేర్కొన్నారు. శనివారం మణికొండలోని 14.వ,వార్డులో హరితహారంలో భాగంగా మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఏం కేసీఆర్ ఎంతో దూరదృష్టితో వందల కోట్లను వెచ్చించి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఎక్కడ మొక్కలు, అడవులు అధికంగా ఉంటాయో అక్కడే వర్షాలు అధికంగా కురిసి, జలాశయాలు నిండుతాయని, పంటలు పుష్కలం గా పండుతాయన్నారు. వాతావరణంలోకి మనుషులు ఇతర ప్రాణులు వదిలే కార్బన్‌డైఆక్సైడ్‌ను పీల్చుకొని ప్రాణ వాయువును వదిలే మొక్కలను ప్రతీ ఒక్కరూ నాటాలని సూచించారు. వాతావరణ కాలుష్యంను తగ్గించే మొక్కలను ప్రతీ ఒక్కరూ తమ బిడ్డల పేర్లు పెట్టుకొని పెంచాలన్నారు. పాతిక సంవత్సరాలు పెంచి పెద్ద చేసిన సంతాని మనలను వదిలి వెళ్లవచ్చుగాని, నాలుగేళ్లు పెంచుకున్న మొక్కలు మాత్రం మనం ఉన్నంత వరకు మనతోనే ఉంటాయని, మన ప్రాణాలు నిలిపి ఉండేలా ఆక్షీజన్‌ను అందిస్తాయని లావణ్య పేర్కొన్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతాం

బిఆర్‌టియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య

హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త : హైదరాబాద్ మహా నగరంలోని ఆటో కార్మికుల సమసనయల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతామని బిఆర్‌టియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఆటో మోటార్ రవాణా కార్మికుల సమస్యల పరిష్కారంపై జాయింట్ యాక్షన్ కమిటీ జెఏసిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మా డిమాండ్ల పరిష్కారానికి మాతో కలిసి వచ్చే పార్టీలకే మేము ఎన్నికల్లో మద్దతునిస్తామని స్పష్టం చేశారు. లక్షలాది మంది నిరుద్యోగులు, యువకులు ఆటో మోటార్ ఫీల్డులో ఉపాధి పొందుతున్నారని, వీరందరి హక్కులను సర్కార్లు కాలరాస్తున్నాయనానరు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో ఆటో మీటర్ల చార్జీలు పెంచాలని, అరుహాలైన రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మించి ఇవ్వాలని, ఇన్సూరెన్స్‌ల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో కమిటీలు వేసి ఉద్యమం ఎలా చేస్తే మా ఇబ్బందులు దూరం అవుతాయో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆటో కార్మికుల సంక్షేమం అంశం ఎవరు మానిఫెస్టోలో పెడుతారో వారికే మా మద్దతుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, ఐఎఫ్‌టియు, ఐఎన్‌టియుసి ప్రతినిధులు కిరణ్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

సైఫాబాద్, జులై 8 ప్రభాతవార్త: కోట్లాది మంది భారతీయుల రక్షణ కోసం దేశసరిహద్దుల్లో రాత్రి భవళ్ళు కాపలా కాసిన మాజీ సైనికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎ.రంగయ్యగౌడ్ విజ్ఞప్తి చేశారు ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర శివారులోని జవహర్‌నగర్‌లో ఉన్న వేల ఎకరాల భూమిలో నగరంలో నివసిస్తున్న 35 వేల మాజీ సైనిక కుటుంబాలకు 250 గజాల చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.

కుక్క కలిచిన చిన్నారితో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

కుక్కల దాడికి గురైన చిన్నారులను

పరామర్శించిన కార్పొరేటర్

నాచారం, జులై 8 ప్రభాతవార్త: నాచారంలో రెండు రోజుల్లో ముగ్గురిని చిన్నారులపై దాడి చేసిన సంఘటనలో కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ స్పందించారు. దాడి చేసిన కుక్కల పట్టించి వాటిని బండి ద్వార పంపించారు. అనంతరం బాదిత పిల్లల ఇం టికి వెళ్లి వారితో యోగ క్షేమాలను తెలుసుకొని తల్లితండ్రులతో మాట్లాడారు. కుక్కలు ఎక్కువగా ఉన్న కాలనీల్లో నుంచి వాటిని పట్టించి పంపిస్తామని కార్పొరేటర్ చెప్పారు. కాగా కుక్కల ధాడిలో తన్విక్, రూవిన్, మరో పాప గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టబుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, సాయిజన్ శేఖర్, యాదగిరి, కురపాక అంజన్న తధితరులు పాల్గొన్నారు.

నేటి పోటి ప్రపంచంలో విధ్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి.. విధ్యార్థులు నేటి ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక క

బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

కుల్సుంపుర ఎసిపి సతీష్ కుమార్

మెహిదీపట్నం, జులై 8, ప్రభాతవార్త : బోనాల ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కుల్సుంపుర ఏసీపీ సతీష్ కుమార్ కోరారు. కార్వాన్ సబ్జిమండి, నట్రాజ్‌నగర్‌లో ఈనెల 15,16,17 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ వివిద శాఖల అధికారులతో పాటు స్థానిక కార్పొరేటర్ స్వామియాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ ప్యాట నందకిషోర్‌తో కలిసి శనివారం నల్లపోచమ్మ, మహంకాళి దేవాలయాల పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ కుమార్ మాట్లాడుతూ..దేవాలయాలు, బస్తీలు, కాలనీలు, ప్రధాన రహదారుల వెంట ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దేవాలయాలు, ఏనుగు అంబారీ ఊరేగింపు ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఆకతాయిలు, గుర్తు తెలియని వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే సోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దేవాలయాల కమిటీ సభ్యులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ దేవాలయాల వద్ద జరుగుతున్న సమాచారాన్ని పోలీసులకు తెలపాలన్నారు. వీరి వెంట కుల్సుంపుర ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఆనందేశి విజయ్ కిషోర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, సభ్యులు గుడబోయిన శివరత్నం, అశోక్ కుమార్, వేణుకుమార్, కట్ట నర్సింగ్‌రావు, శ్యాంసుందం, నీరంజన్‌బాబు ఉన్నారు.

మధ్యప్రదేశ్‌లోనూ గురుకులాలు ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం పెట్టండి

సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన ఎంపీ ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ

హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాలు అమలు చేస్తున్న మాదిరిగా విద్యా, ఉద్యోగ స్కీములను ముఖ్యంగా బీసీలకు ఫిజల రియంబర్స్ మెంట్, గురుకుల పాఠశాల స్కీములను మధ్యప్రదేశ్‌లో పెట్టాలని అలాగే బిసి బిల్లు పెట్టి అసెంబ్లీలో తీర్మాణం చేయాలని జాతీయ బిసి సంక్షేమం సంఘం నాయకులు, ఎంపి. ఆర్.కృష్ణయ్య శివరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకం గా కలిసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యాద్వారానే బీసీ కులాలాల్లో సంపూర్ణ, సమగ్ర వికాసం చెందుతారని పేదరికం మూలంగా బీసీ కులాలు విద్యకు దూరమౌతున్నారని అందువల్ల విద్య అందివ్వడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం 50 సంవత్సరాలుగా పోరాడి దేశంలో ఎక్కడా విధంగా హాస్టళ్లు పెట్టాలని 6వేల హాస్టల్లు 6లక్షల మంది 3వ తరగతి నుంచి పీజీ వరకు ఉచిదంగా చదువుతున్నారని చెప్పారు. . సీఎంను కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నందగోపాల్, గుండేటి శంకర్, పృథ్వీ గౌడ్, నిఖిల్ పాల్గొన్నారు.

పాతబస్తీలో బోనాల జాతర ఉత్సవాలకు గట్టి బందోబస్తు

చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్

చార్మినార్,జూలై 8 ప్రభాతవార్త : బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ అన్నారు.బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా శనివారం పాల్కేగార్డెన్‌లో చార్మినార్, హుస్సేనీఆలం,కామాటిపుర పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు దేవాలయాలకు చెందిన కమిటి ప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను జరుపుకుని తమ సహకారాన్ని పోలీసులకు అందించాలని కోరారు.అన్ని మహంకాళీ దేవాలయాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ ఇన్‌స్పెక్టర్ బి.కోటయ్య,హుస్సేనీఆలం సిఐ నరేష్ కుమార్,కామాటిపుర పోలీస్ స్టేషన్ సిఐ యాదేందర్‌తో పాటు పలువురు ఎస్ఐలు,దేవాలయాల కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానమే నిజమైన గేమ్‌చేంజర్

వెంగళరావునగర్ నలంద ఆడిటోరియంలో జరిగిన సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు వివరిస్తున్న కేంబ్రిడ్జ్ ఇన్నోవేషన్ సెంటర్, ఇఎస్‌టీ గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ సింధు భాస్కర్

యూసుఫ్‌గూడ, జూలై 8, ప్రభాతవార్త : నేటి ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానమే నిజమైన గేమ్‌చేంజర్ అని కేంబ్రిడ్జ్ ఇన్నోవేషన్ సెంటర్ ఇఎస్‌టిగ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ సింధు భాస్కర్ పేర్కొన్నారు. శనివారం వెంగళరావు నగర్‌లోని నలంద విద్యాలయం ఆడిటోరియంలో నలంద విద్యార్థులతో జరిగిన అవగాహన కార్యక్రమంలో జరిగిన ఆర్థిక రంగంలో, సాంకేతిక పురోగతిపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతరిక్షం సాంకేతిక పరిజ్ఞానంతో విప్లవాత్మక ప్రగతి సాదించవచ్చని అన్నారు.ప్రపంచంలో డిజిటలైజేషన్‌తో అనేక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీని ద్వారా వ్యవసాయ రంగం, వైద్య రంగం, ఫార్మారంగం ఇలా అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధ్యమైనదని తెలిపారు. ఇది ఎంతో శుభపరిణామమని అన్నారు.దీంతో పాటు అంతరిక్ష సాంకేతికతను ఉపయోగించి ఇంకా ఎంతో ప్రగతిని సాదించవచ్చని వివరించారు. ముఖ్యంగా అంతరిక్ష సాంకేతికతతో నూతన ఆవిష్కరణలతో పాటు శాస్త్రీయ అన్వేషణ, ఆర్థిక వృద్దికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.జాతీయస్థాయిలో ఫైనాన్షియల్ టెక్నాలజీ రంగంలో ఇప్పటికే డాక్టర్ సింధు భాస్కర్ ఎంతో పేరు గడించారు. డాక్టర్ సింధు భాస్కర్ స్ఫూర్తి దాయకమైన ప్రసంగానికి ఉత్తేజితులైన విద్యార్థులు, యాజమాన్యం, అధ్యాపకులు ఈసందర్భంగా ఆయనను గణంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో నలందా విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనువాసరాజు, డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యపు వర్మతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహోన్నతమైనది మన సనాతన ధర్మం

కృష్ణ చైతన్య ఆశ్రమ శిష్యుడు శంకర చైతన్య

ధర్నాచౌక్, జూలై 8, ప్రభాతవార్త: మన సనాతన ధర్మం అత్యంత మహోన్నతమైనదని, దాని విశిష్టత భవిష్యత్ తరాలకు అందచేయవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని కడపజిల్లా రాజంపేటలో ఉన్న కృష్ణ చైతన్య ఆశ్రమ శిష్యుడు శంకర చైతన్య అన్నారు. శనివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని బలిజ భవనంలో ప్రపంచానికి సనాతన ధర్మ విశిష్టతను తెలియచెప్పే సభను శంకర చైతన్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆత్మ విశ్వాసం, బలం ఉంటే కాలకూట విషాన్ని అయినా అమృతంలా త్రాగవచ్చునని అన్నారు. ఏ వ్యక్తి అయినా ఏ జాతి అయినా తనలో తాను విశ్వాసాన్ని ఎప్పుడు కోల్పోతారో అప్పుడే వారు మరణించినట్లు లెక్క అన్నారు. ఆత్మ విశ్వాసపరులు దేన్ని అయినా తేలికగా సాధిస్తారని, మనలో చేతకాని వారు ఎవరూ ఉండరని అన్నారు. మనం అపార శక్తి వంతులమని, భారతీయులు అంటే రాళ్లు రప్పలను మాత్రమే పూజించే మూర్ఖులు కాదని, ప్రపంచానికి ఏదైనా సందేశం ఇవ్వాలంటే అది కేవలం భారతీయుల వల్ల మాత్రమే అవుతుందని అన్నారు.

మద్యంమత్తులో అర్ధరాత్రి గొడవలు.. పలువురికి గాయాలు

యూసుఫ్‌గూడ, జూలై 8, ప్రభాతవార్త : రెండు గ్రూపులకు చెందిన యువకులు శుక్రవారం అర్ధరాత్రి మద్యం మత్తులో గొడవకు దిగడంతో పలువురు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. వివరాలలోకి వెళితే బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబాశైలానీ నగర్ బస్తీలో అర్ధరాత్రి మద్యం మత్తులో రెండు గ్రూపులకు చెందిన యువకులు గొడవకు దిగారు. ఇరువర్గాలు కత్తులు, ఇనుపరాడ్లతో పరస్పరం దాడి చేసుకున్నారు.వీరి గొడవతో బస్తీతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలలోని ప్రజలు నివాసితులు భయంతో పరుగులు తీశారు. ఒక వర్గానికి చెందిన యువకులు కత్తులతో మరో వర్గంపై దాడిచేయడంతో అందులో కొందరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పెద్ద ఎత్తున పోలీసులు అక్కడికి చేరుకుని అల్లరి మూకలను చెదరగొట్టారు. గొడవకు కారణమయిన ఇరువర్గాలలోని యువకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఘటాల ఊరేగింపులో బిఆర్ఎస్ నాయకులు

బేగంబజార్,జూలై 8ప్రభాతవార్త: సంప్రదాయాలకు, సంస్కృతికి నిలయం తెలంగాణ రాష్ట్రమని గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్ కుమార్ యాదవ్ అన్నారు. తెలంగాణ ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పుర స్కరించుకుని అమ్మవారి ఘటాల ఊరేగింపు నిర్వహించారు. న్యూ ఉస్మాన్‌గంజ్ మహంకాళి అమ్మవారి ఆలయం నుంచి ఘటాలకు బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్ కుమార్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాలకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేయడం సంతోషదాయకమన్నారు.

5వ వార్డు మహాత్మ గాంధీ నగర్‌లో పూజలు చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

ఆలయ అభివృద్ధికి పాటుపడాలి

మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, జూలై 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ లోని పలు ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం కంటోన్మెంట్ 5వ వార్డు మహాత్మగాంధీ నగర్ నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి గోపురం ఆవిష్కరణ మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, బిఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహ్మ, ప్రవీణ్ యాదవ్, పెంట శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆలయ నిర్వాహకులు గంట రాజు, మల్లప్ప, నాగరాజు, సాయిరామ్‌లు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

మంత్రిని కలిసిన మహంకాళి ఆలయం కమిటి ప్రతినిధులు

చార్మినార్,జూలై 8 ప్రభాతవార్త : ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,పాడి పరిశ్రమల అభివృద్ధి సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శనివారం శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం కమిటి ప్రతినిధులు కలిసి బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి 75వ వజ్రోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి దేవాలయం కమిటి అధ్యక్షులు రాందేవ్ అగర్వాల్,సలహాదారులు జి.రాజారత్నం, కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్.పి..క్రాంతి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.దేవి ఉపాసకులు సంఖ్యాశాస్రవేత్త దైవజ్ఞ శర్మ శు క్రవారం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ధ్వజారోహణను ప్రారంభించారు

సమస్యలు పరిష్కరించాలి

సమస్యలు పరిష్కరించాలని చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డికి విన్నవిస్తున్న మణికొండ కాలనీల ప్రతినిధుల బృందం

నార్సింగి, జూలై 8 ప్రభాతవార్త : తమ కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆల్‌కాలనీస్ ప్రతినిధుల బృందం శనివారం చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి ముందు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల మాట్లాడుతూ ఇంటిపన్ను మదింపు విధానం, మురుగునీటి వ్యవస్థ, రోడ్డు వెడల్పు వంటి సమస్యలు పరిష్కరించాలని ఎంపిని కోరామన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో రెంటల్ వ్యాల్యూపైన, మున్సిపాలిటీలలో క్యాపిటల్ వ్యాల్యూ పైన పన్ను వసూలు చేయడం అన్యాయమన్నారు. దీంతో మున్సిపాలిటీలలోని ఇళ్ల పన్ను రాజధాని హైదరాబాద్ కంటే రెట్టింపుగా వసూలు చేస్తున్నారన్నారు. పండెన్ వాగు నాలాపై బాక్స్ బ్రెయిన్ నిర్మాణం నెక్‌నాంపూర్ చెరువు వరకు పూర్తి చేయాలన్నారు. ఫ్రెండ్స్ కాలనీ నుంచి బిఆర్‌ఎస్ వరకు పంచవటి నుంచి ల్యాంకోహిల్స్ వరకున్న రోడ్లను వెంటనే వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ఆంజనేయులు, బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

అతివేగంతో కారు బోల్తా

యూసుఫ్‌గూడ, జూలై 8, ప్రభాతవార్త : జూబ్లిహిల్స్ రోడ్డు నెంబర్ 45లో డ్రైవర్ నిర్లక్ష్యంగా కారునడుపుతూ అతివేగంగా వెల్లడంతో కారు బోల్తాపడి సంఘటన జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రోడ్డునెంబర్ 45లో అతివేగంగా కారుడ్రైవర్ కారును నడపడంతో కారు బోల్తా పడగా కారులో ఉన్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

PUBLIC NOTICE

General Public is hereby informed and notified that our client is intending to purchase the Property bearing All that Plot No. 40 in Sy No 10/Part total admeasuring 266.00 Sq Yards, situated at Rajendranagar Mandal, Ranga Reddy District, T.S., from 1.Mr. K.L. Rao @ Kondala Rao Hari S/o. Late Laxmi Rajam and 2. Mrs. Anasuya @ Sulochana I W/o. Mr. I Devender Reddy, for valuable Sale Consideration. Any person (s) having any right, title or interest in respect of the above property shall intimate their objections within 7 days from the date of this publication, or otherwise the transaction may be completed at the option of our client. The objections, if any, received thereafter shall be deemed to have been waived.

Sd/- Akshat Sanghi & Pranita Sanghi, Advocates
Flat No.302, Vansh Towers, 3rd Floor, Mahesh Nagar Colony, Chirag Ali Lane, Hyd - 500 001. Cell No.: 09963102934
e-mail: akshatsanghi@gmail.com

విలువకట్టలేని గురుశిష్య బంధమే జీవనాడి : జూలూరు గౌరీశంకర్

సాహితీ పురస్కార గ్రహీతలతో గౌరీశంకర్, పత్తిపాకమోహన్

రవీంద్రభారతి, జూలై 8 ప్రభాతవార్త : ఈ జగత్‌లో విలువకట్టలేని గురుశిష్య బంధమే జీవనాడి అని, గురువును స్ఫూర్తిగా తీసుకుని సాహిత్య కృషి సాగించడం ఎంతో అభినందనీయమని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ అన్నారు. జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్, మల్లవరపు జాన్ మధుర సాహిత్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో మధురకవి మల్లవరపు జాన్ సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖాధ్యక్షుడు డా. కోయి కోటేశ్వరరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూలూరు గౌరీశంకర్ విశిష్ట అతిథులు నేషనల్ బుక్ ట్రస్ట్ సంపాదకుడు డా. పత్తిపాక మోహన్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, జెల్లా విశ్వనాథకుమార్, సి.ఎస్.రాంబాబు, తంగిరాల సోనీ, మల్లవరపు సుధాకరరావు, కాసుల రవికుమార్ తదిత రులతో కలిసి ప్రముఖ సాహిత్యవేత్త, వైజ్ఞానిక, మీడియా విశ్లేషకుడు డా. నాగసూరి వేణుగోపాల్‌ను ఘనంగా సత్కరించి 2020కిగాను; ప్రముఖ కవి, విమర్శకుడు, పత్రికా సంపాదకుడు శిఖామణి (ఆచార్య కె.సంజీవరావు)ను ఘనంగా సత్కరించి 2021కిగాను; ప్రముఖ కవి, అనువాదకుడు ముకుంద రామారావును ఘనంగా సత్కరించి 2022 సంవత్సరానికిగాను మధుర కవి మల్లవరపు జాన్ సాహితీ పురస్కారాలను ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు. అనంతరం అతిథులు ప్రసంగించారు. చివరిగా పురస్కార స్వీకర్తలు తమ స్పందనను తెలియజేశారు.

అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందిన వైఎస్సార్

వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నోముల ప్రకాష్

నోముల ప్రకాష్ గౌడ్

తార్నాక, జూలై 8 ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందిన నాయకుడు వైస్.రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు నోముల ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. లాలాపేట్ లేబర్ అడ్డా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోముల ప్రకాష్ గౌడ్ హైజరై వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమం తిరిగి రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుంతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబ్లాక్ అధ్యక్షులు సురేష్ లాల్, గణేష్ యాదవ్, రామ్‌లాల్, మాజీ కార్పొరేటర్ ఎమ్మార్ శ్రీనివాస్, లాజరస్, కిషోర్ యాదవ్, మణికుమార్, హరి నాథ్, ఆటో శ్రీనివాస్,రవి, ఆలకుంట్ల లింగయ్య, వేముల శ్రీనివాస్, ప్రవీన్‌లాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

5వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా

సామాజిక కార్యకర్త తెలుకుంట సతీష్‌గుప్త

కంటోన్మెంట్, జూలై 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని సామాజిక కార్యకర్త, వాసవి కాలనీ మాజీ అధ్యక్షుడు తెలుకుంట సతీష్ గుప్త అన్నారు. శనివారం 5వ వార్డులోని శాంతి దీప్ కాలనీఓల పర ్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి సమస్యలను బోర్డు అధికారుల దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

వరంగల్ విజయ సంకల్ప సభకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 8 ప్రభాతవార్త : వరంగల్ హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో శనివారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభకు జిహెచ్ఎంసి బిజెపి విప్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయ సంకల్ప సభకు పెద్ద ఎత్తున్న తరలి వెళ్తున్నామని తెలిపారు. డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్దన్, సీనియర్ నాయకులు,అన్ని మోర్చ ల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు బహిరంగసభకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

భజరంగ్ సేనా ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాల పంపిణి

అష్టల్‌గంజ్,జూలై 8ప్రభాతవార్త: తెలంగాణ ఆషాడ మాసా న్ని పురస్కరించు కుని తెలంగాణభజరంగ్ సేనా ఆధ్వర్యంలో ఉజ్జయిని మహంకాళి ఆలయంలో జరిగే బోనాల పండుగ సందర్భంగా భక్తులకు భగవద్గిత పుస్తకాలను పంపిణి చేయనున్నట్లు తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త తెలిపారు.శనివారం కార్యాలయంలో భగవద్గి త పుస్తకాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువు ఇంట్లలో భగవద్గిత పుస్తకాలను ఉండాలనేది భజరంగ్‌సేనా లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో భజరం గ్‌సేనా ప్రతినిధులుసూర్యశక్లా,వికాష్ సింగ్ రాజ్‌పుత్,ప్రవీణ్ యాదవ్,శ్రీనివాస్‌గుప్త,సంగం,గిరిధర్,గోపాల్,సుదర్శన్‌తివారి,మహేష్,అజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డిపిఎస్ విద్యార్థుకు ఘనసన్మానం

చెక్కు జ్ఞాపికను అందజేస్తున్న చైర్మన్ మల్కాకొమురయ్య

నాచారం, జూలై 8 ప్రభాతవార్త: బోర్డు పరీక్షల్లో నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మంచి ఫిలితాలు సాధించారు. 10,12, సిఏఐఈ విద్యార్థులను స్కూల్ ఇవరణలో ఘనంగా సత్కతిరించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన 70 మంది విద్యార్థులకు సరిఫికెట్లు, మొమెంటోలు, 10లక్షల చెక్కులను అందించారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు అత్తుమ ఫలితాలు సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో అకాడమిక్స్‌లో అగ్రగామిగా మారడానికి దోహదపడిందన్నారు. స్కూల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మల్లాక యస్వీ, జాతీయ అవార్డు గ్రహీత, సీనియర్ ప్రిన్సిపల్ డివ్యూటి డైరెక్టర్ సునితా రావు టీచర్ల ను, పేరెంట్స్‌ను అభినందిస్తూ వారి కృషికి తమ పిల్లలు ప్రశంసలు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్లు సురేఖ నాయిని, గౌరీ వెంకటేష్, శాంతితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఓరుగల్లు సభకు వెళ్లిన కార్పొరేటర్ బృందం

ఓరుగల్లు సభకు వెళ్లిన కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్, గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్

గోషామహల్,జూలై 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఓరగల్లులో జరిగిన బిజెపి విజయ సంకల్ప సభకు విచ్చేసిన సందర్భంగా గోషామహల్ నియోజక వర్గం నుంచి బిజెపి కార్పొరేటర్లు,బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున్న తరలి వెళ్లారు.గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్, బేగంబజార్ డివిజన్ బిజెపి కార్పొరేటర్,జిహెచ్ఎంసి పక్షనేత గొంటి శంకర్ యాదవ్, బిజెపి నాయకులు కృష్ణ,కట్ట రమేష్‌ముదిరాజ్, సుధీర్,రాజుమహారాజ్ తదితరులు తరలి వెళ్లారు.గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపికార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్‌బిస్వా, జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ తమ అనుచరులతో కలిసి బయలు దేరి వెళ్లారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా హైదరాబాద్, నారాయణగూడ, శ్రీకాంత్, ఇం.నం.3-5-1089/1/K/1 నివాసి, వృత్తి: సీనియర్ సిటిజన్, వయసు సుమారు 68 సంవత్సరములు పేరు శ్రీమతి సుమన్ లత, భర్త రామ్‌లాల్ గుప్తా నా క్లయింట్, ప్రస్తుత నగారెడ్డి జిల్లా, నగారెడ్డి మండలం, మామిడిపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నం.295 యొక్క భాగమైన 500 చ.గజాలు లేదా తత్సమానమైన 418.06 చ.మీటర్ల ప్లిన్త్ ఏరియా, ప్లాట్ నం.624 (ఫేజ్-I)గా మార్క్ చేయబడిన వ్యవసాయ భూమి యొక్క మొత్తం తాసు అనుభవదారులు మరియు సాంగీదారులు, సంపూర్ణ యజమానిగా ప్రకటించారు. భూమి హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.623, దక్షిణం: ప్లాట్ నం.625, తూర్పు: ప్లాట్ నం.611, మరియు పడమర: 30' అడుగుల వెడల్పు రోడ్. దాన్ని అలుగు మల్లయ్య నుండి అతని యొక్క రిజిస్టర్డ్ అటార్నీ హోల్డర్ జి.రంగారెడ్డి ద్వారా వెల్లుబాటు కలిగిన విక్రయ పరిగణన క్రింద సంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.3808/1986 తేదీ: 08.05.1986 రిజిస్టర్డ్ క్రింద దానిని కొనుగోలు చేసుకొని మరియు ఆ తేదీ నుండి నేటి వరకు నా క్లయింట్ దానిని శాంతియుత స్వాధీనదారునిగా దాని సొంత అనుభవ దారునిగా ఎటువంటి అవరోధం లేకుండా ఉన్నారు. అలా ఉండగా 25.06.2023న నా క్లయింట్ ఇంటి ఇంట్లో 08.05.2023 తేదీగల ఆ ఒరిజినల్ సేల్ డీడ్ సదరు డాక్యుమెంట్ నం.3808/1986, ఆ సదరు ఆస్తిలో ఇల్లు నిర్మ

రహదారి పక్కనే అనుమతి లేకుండా వ్యాపార షెడ్ల నిర్మాణం

జేబులు నింపుకుంటున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు - నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు అక్రమ షెడ్ల నిర్మాణాలు

వత్తాసు పలుకుతున్న ఓ ప్రధాన పార్టీ నాయకులు

అనుమతి లేని షెడ్ల నిర్మాణం దృశ్యం

ఎల్.బి.నగర్, జూలై 8 ప్రభాతవార్త : జాతీయ రహదారి పక్కన అడ్డగోలుగా జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా పెద్దఎత్తున షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రతి రోజు కోట్లాది రూపాయల వ్యాపార లావాదేవీలు జరిగే వ్యాపార కేంద్రాలు రహదారి పక్కనే పెద్దఎత్తున ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు యదేచ్ఛగా జరుపుతున్నారు. ముఖ్యంగా మార్బుల్ దుకాణాలయజమానులు ఇష్టారాజ్యంగా టౌన్‌ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై నిర్మాణాలు చేపడుతున్నారు. హయాత్‌నగర్, సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని నాగోల్ ఎల్బీనగర్ జాతీయ రహదారిలో మార్బుల్ దుకాణాల యజమానులు షెడ్ల నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేస్తున్నారు. జిహెచ్ఎంసి నిబంధనలను తుంగలో తొక్కుతూ షెడ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల జిహెచ్ఎంసి కోట్లాది రూపాయల ఆదాయం కోల్పోతుంది. టౌన్‌ప్లానింగ్ అధికారుల అండదండల తోనే మార్బుల్ దుకాణాల యజమానులు షెడ్ల నిర్మాణాలు యదేచ్ఛగా నిర్మించుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నాగోల్‌కు చెందిన ఓ నాయకుడి అండదండలతోనే మార్బుల్ దుకాణాల యజమానులు షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి పక్కన అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లతో జిహెచ్ఎంసి కోట్లాది రూపాయల ఆదాయం కోల్పోతున్నప్పటికీ టౌన్‌ప్లానింగ్‌లోని ఉన్నతాధికారులు కూడా అటువైపు తొంగి చూడకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఓ పార్టీకి చెందిన నాయకులు మధ్యవర్తిత్వం వహిస్తూ దుకాణ యజమానులు టౌన్‌ప్లానింగ్ అధికారులకు పెద్దమొత్తంలో ముట్టచెబుతూ ఆ నాయకులు కూడా జేబులు నింపుకుంటున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే కాలనీల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. టౌన్‌ప్లానింగ్ ఏసీపీలు, టిపిఎస్‌లు, చైన్‌మాన్లు, మ్యాక్ ఇంజ నీర్లు చర్యలు చేపడుతున్నామంటూ, నోటీసులు జారీ చేస్తామంటూ కాలయాపన చేస్తూ అక్రమ నిర్మాణదారులకే వత్తాసు పలుకుతున్నారని పలువురు ఫిర్యాదుదారులు అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోకుండా అధికారులు స్వలాభం కోసమే తాపత్రయ పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయల జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న స్థానిక అధికారులపై గతంలో ఏసీబీ దాడులు కూడా జరిగినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు అక్రమ షెడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్యాలు

మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శన ఇస్తున్న యువతి

ఉప్పల్, జూలై 8 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం యంపీ థియేటర్‌లో ప్రవాస భారతీయురాలు కుమారి సుయేష అత్తులూరి కూచిపూడి ప్రదర్శన ఎంత గానో అలరించింది. అమెరికా బోస్టన్‌లో తన తల్లిదండ్రులతో నివసిస్తున్న సుయేష అత్తులూరి గత 10 సంవత్సరాలనుండి బోస్టన్‌లో గురువు శ్రీమతి నీనా గులాటి దగ్గర మన సంప్రదాయ నృత్యమైన కూచిపూడిలో శిక్షణ తీసుకుంటున్నారు. తన వాళ్ళ మధ్య నేడు శిల్పారామంలో ప్రదర్శన ఇవ్వడం చాల అదృష్టంగా భావిస్తున్నానని సుయేష తెలిపారు.

మన్సూరాబాద్ డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

మన్సూరాబాద్, జూలై 8 ప్రభాతవార్త : మన్సూరాబాద్ డివిజన్ సరస్వతినగర్, శ్రీరామనగర్ కాలనీలలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. ముందుగా డ్రైనేజీలు, రోడ్లు మరమ్మతులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. విడతలవారిగా అన్ని సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జగదీష్ యాదవ్, నాయకులు రామాచారి, యాదగిరినేత, రామచంద్రారెడ్డి, యువ నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో చక్కటి ఆరోగ్యం : ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, జూలై 8 ప్రభాతవార్త : వ్యాయామంతో చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేట మున్సిపల్ కాలనీలోని తాళజాతివనంలో ఏర్పాటు ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. అదేవిధంగా హెల్త్ సెంటర్ గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైపుద్దీన్‌షఫీ, వార్డు కమిటీ సభ్యుడు శ్రీనివాస్, డాక్టర్ జ్యోతి, విజయ్‌కుమార్, అలీం, అధికారులు పాల్గొన్నారు.

పేదల కోసం పరితపించిన దివంగత సిఎం వైయస్సార్ : మల్‌రెడ్డి రామిరెడ్డి

ఎల్.బి.నగర్, జూలై 8 ప్రభాతవార్త : నిరుపేద ప్రజల కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరంతరం పరితపించేవారని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్‌రెడ్డి రామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ జయంతి సందర్భంగా కొత్తపేటలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజులరెడ్డి, లింగాల కిషోర్‌గౌడ్, మల్లారపు శ్రీనివాస్, సదాశివుడు, సురేందర్‌రెడ్డి, గజ్జి శ్రీనివాస్‌యాదవ్, స్వర్ణమాధవి, మాక్సూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి : ఎయిర్ కమాండర్ విజిలి మధుసూధన్‌రెడ్డి

విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఎయిర్ కమాండర్ మధుసూధన్‌రెడ్డి

నాచారం. జూలై 8 ప్రభాతవార్త: చిన్నతనంనుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఎయిర్ కమాండర్ విజిలి మధుసూధన్‌రెడ్డి పేర్కొన్నారు. హబ్సిగూడలోని సారథి స్కూల్లో విద్యార్థి ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎయిర్ కమాండర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నాయకులని వారికి పాఠశాలలు, కళాశాల్లో నాయకత్వ లక్షణాలు అవర్చుకునేలా చూడాలని సూచించారు. బాల్యం నుంచి క్రమ శిక్షణతో కూడిన విధ్యను అందించాలని కోరారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, ప్రెఫెక్ట్స్ మెంబర్లు తమ వంతు బాధ్యతలను అంకిత భావంతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అగస్త్య, కౌశిక, కౌండిన్య, విశిష్ట రంగాల విద్యార్థులంతా కనుల పండువగా మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం స్కూల్ యాజమాన్యం మధుసూధన్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మిప్రసన్న, పిఆర్ఓ రమేష్, డైరెక్టర్ నీలం లావ్యణి, ఉపాధ్యాయులు, హెడ్ బాయ్, హెడ్‌గర్ల్ నిష్ట తధితరులు పాల్గొన్నారు.

ఎల్బినగర్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నాం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సైదాబాద్, జూలై 8 ప్రభాతవార్త : ఎల్బినగర్ నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్‌లోని పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో భాగంగా మెట్రో పక్కన, డి మార్ట్ పక్కన సర్వీస్ రోడ్డును వన్ వే చేస్తే ఎలా ఉంటుందో పరిశీలన చేస్తామన్నారు. మజీద్ గల్లీ వైపు సాఫీగా ప్రయాణం చేసేలా కొంతమేర ఫుట్ పాత్ తొలగిస్తామని అన్నారు. అవసరమైన చోట నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తామని, నూతన రోడ్ల నిర్మాణం చేపడతామని, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, స్థలం ఉన్నచోట కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, నాయకులు వరప్రసాద్ రెడ్డి, రమేష్, శ్రీధర్‌గౌడ్, శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహాగుప్తా, రాకేష్‌తాగూర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోడీ సభకు తరలిన మహేశ్వరం నేతలు

సరూర్‌నగర్, జూలై 8 ప్రభాతవార్త: వరంగల్‌లో జరిగిన ప్రధాని నరేంద్రమోడి సభ బిజెపిశ్రేణుల్లో ఉత్తేజం నింపిందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలను శంకర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం నుండి కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు తరలివెళ్ళారు. ప్రధాని సభ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రధాని పర్యటన పార్టీ క్యాడర్‌లో జోష్‌ను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుపతి, మహేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పద్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అందెల ఆధ్వర్యంలో... మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వరంగల్‌లో జరిగిన ప్రధాని మోడి సభకు తరలివెళ్ళారు. ప్రధాని కార్యక్రమం సందర్భంగా గడప గడపకు బిజెపికి స్వల్ప విరామం ఇచ్చిన అందెల వరంగల్‌లో కూడా ప్రధాని సభకు అట్టహాసంగా తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో కడారి జంగయ్య, దేవేందర్‌రెడ్డి, మంద జ్యోతి పాండు, వెంకట్‌రెడ్డి, లింగంయాదవ్, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం : మేయర్ చిగిరింత పారిజాత



వైఎస్ఆర్ జయంతి సందర్భంగా కేకు కట్ చేస్తున్న చిగిరింత పారిజాత

సరూర్‌నగర్, జూలై 8 ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే వైఎస్ హయాంలో మాదిరిగా పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని వైఎస్ఆర్ పార్కు చౌరస్తాలలో శనివారం దివంగత సిఎం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా హాజరైన పారిజాత నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంక్షేమం అంటేనే వైఎస్సార్ పేరు అందరికీ గుర్తుకు వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వస్తేనే పేదల సంక్షేమం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేప భాస్కర్‌రెడ్డి, కొత్త మనోహర్‌రెడ్డి, బంగారు బాబు,వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కందాడి శ్రీరాంరెడ్డి, బాల్‌నింగని జంగయ్య, ఎద్దబావి వెంకట్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, బండారి మనోహర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత

అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యాదగిరి తదితరులు

మలక్‌పేట, జూలై 8 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని రాజరాజేశ్వరి దేవాలయ అధ్యక్షుడు జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి రాజేశ్వరరావులు పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లోని ఆలయంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి అలంకరణలో అమ్మవారిని సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించే బోనాల కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రంలో ఆలయ సభ్యులు విష్ణువర్ధన్‌యాదవ్, నర్సింహ్మ, విశాల్, అర్చకులు దేశపతి నాగరాజుశర్మ, జంగంగౌడ్, కృష్ణగౌడ్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ధర్మరాజుయాదవ్, గోవర్ధన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి తమ వంతు సేవలందిస్తాం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి, చిత్రంలో శాలిని

మలక్‌పేట, జూలై 8 ప్రభాతవార్త : సమాజానికి తమవంతు సేవలు అందిస్తామని బిఐసిసిఐ, ఆలయఫౌండేషన్ నిర్వాహకులు యేపూరి కృష్ణమూర్తి పేర్కొన్నారు. మూసారాంబాగ్ ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన వ్యాపారలను నిర్వహించేందుకు లాభసాటి ఆలోచనలతో ముందుకు వస్తే బ్యాంకుల ద్వారా రుణాల రూపంలో పెట్టుబడి, ప్రోత్సాహాన్ని అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజలు రుణాల చెల్లింపుపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి మేళాలు ఉపయోగపడతాయన్నారు. విద్య, వ్యాపారం, గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు ఇస్తున్నామని తెలిపారు. స్టాండప్, స్టార్టప్ ఇండియా ముద్ర వంటి పథకాల ద్వారా రుణాలు పొంది వాటి ద్వారా ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటామని అన్నారు. రూ. 10వేల నుండి 2కోట్ల వరకు 16 రకాల రుణాలను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్క సామాన్య వక్తికి రుణం వచ్చే విధంగా కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో శాలిని తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మంచి నీటి సరఫరాను ప్రారంభిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జూలై 8 ప్రభాతవార్త: ప్రణాళికాబద్ధంగా జల్‌పల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో రూ.5 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి సిఎం కెసిఆర్, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌లు ప్రత్యేక నిధులు మంజూరు చేశారని, చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు జరిపిస్తున్నామని పేర్కొన్నారు. కాగా మంత్రి పర్యటన సందర్భంగా వందలాది మంది మున్సిపాలిటీ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఆమెకు ఘన సాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్‌పర్సన్ ఫర్హానా నాజ్, కమీషనర్ వసంత, పలువురు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్, ఎంఐఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీరప్పగడ్డలో ఎమ్మెల్యే భేతి పాదయాత్ర

ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ గీతకు సమస్యలు వివరిస్తున్న బీరప్పగడ్డ వాసులు

ఉప్పల్, జూలై 8 ప్రభాతవార్త : ఉప్పల్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డ, అన్నపూర్ణకాలనీ, న్యూ ప్రశాంత్‌నగర్, తదితర ప్రాంతాల్లో శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పలువురు పార్టీ నేతలతో కలిసి పర్యటించారు. ప్రజా సమస్యలపరిష్కారమే ధ్యేయంగా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటిఇంటికి తిరుగుతూ వారి సమస్యలు యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. కాలనీలలో డ్రైనేజీ, ఓపెన్ నాలా ఆధునికరణ, అవసరమైన చోట్ల మ్యాన్ హోళ్ల ఏర్పాటు, సీసీ రోడ్లు వేయాలని, విద్యుత్ స్తంభాల ఆధునీకరణ, వీధిదీపాల ఏర్పాటు, త్రాగునీరు పైపులైను వేయాలని, లీకేజీ సమస్య, కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఎక్స్‌టెన్షన్ చేయాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం బీరప్పగడ్డ వాటర్‌ట్యాంక్ ఆవరణంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలను వివరించి, వాటిని పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రబుదాస్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్‌రెడ్డి, గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లే నర్సింగరావు, నాయకులు కొక్కొండ జగన్, బన్నాల ప్రవీణ్, వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతిరెడ్డి, గుడి మధుసూదన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం వైయస్సార్

వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జక్కిడి

మన్సూరాబాద్, జూలై 8 ప్రభాతవార్త : పేద ప్రజల భవిష్యత్‌కు పునాదులు వేయడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అహర్నిశలు కృషి చేశారని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కామినేని చౌరస్తాలోని వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జక్కిడి మాట్లాడుతూ... పేదలకు పెన్షన్లు,ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని గుర్తు చేశారు. వైఎస్సార్ అనగానే సంక్షేమం, అభివృద్ధి మాత్రమే గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పృథ్వీరాజ్, రాజ్‌కుమార్, రాజశేఖర్, బుద్దా సత్యనారాయణ, ఎర్రబెల్లి సతీష్‌రెడ్డి, మమ్మద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున మాంటిస్సోరిలో ఘనంగా ఫ్రెషర్స్‌డే

సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

వనస్థలిపురం, జూలై 8 ప్రభాతవార్త : వనస్థలిపురం డివిజన్ శ్రీనివాసపురం కాలనీలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త విద్యార్థులు పాత విద్యార్థులతో కలిసి పోవడానికి ఈ ఫ్రెషర్స్ డే దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆయారంగాల్లో ప్రోత్సహించాలని ఆయన సూచించారు. తమ విద్యా సంస్థలలో విద్యా బోధనతో పాటు ఇతర అంశాలకు కూడా తగినంత ప్రోత్సాహం ఇస్తున్నామని విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, సీ.ఏ.ఓ ఏ.శేషారావు, వైస్ ప్రిన్సిపల్ ఏ.లక్ష్మి, ఇంచార్జీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : యాదిరెడ్డి

తుర్కయంజాల్, జూలై 8 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం మండల ఎంపీపీ పి.కృపేష్ హాజరై మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యకర్త కేసీఆర్‌ల పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ కోరారు. అదే విధంగా మున్సిపాలిటీలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, మిషన్ భగీరథ నీళ్లు, విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు ఎలాంటి సమస్యలున్న వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చెవుల దశరథం, కొత్తకుర్మా కార్తీక్, మేతరి శంకర్, జొన్నాడ వెంకటరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.